రైతులకు స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమం

❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

దశ, భద్రాద్రి కొత్తగూడెం : రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.

ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000 తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం ఫెన్సింగ్ కౌజు పిల్లలు ఫీడ్ అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరం గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అనేక రకాల సమీకృత పంటల సాగుతో పాటు జీవామృతం పంచగవ్య వంటి సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లను పరిశీలించి సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరిగి సాగు ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక లాభాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువ రైతు కుంజా సందీప్‌ను కలెక్టర్ అభినందిస్తూ సేంద్రియ సాగును మరింత విస్తృతంగా చేపట్టాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ గ్రామంలోని యువ రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు సుజాతనగర్‌లోని రవి హైబ్రిడ్ సీడ్స్ కేంద్రాన్ని సందర్శించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశుపోషణ పక్షుల పెంపకం చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు బ్యాక్‌యార్డ్ యూనిట్లు సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం

దశ నడిగూడెం : రత్నవరం గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు, పల్లి సంజీవరెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు లో మంగళవారం అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపం లో జరిగిన కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల స్థాయిలో గోపుత్ర ఉత్తమ రైతు పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సాధికార సంస్థ చైర్మన్ పెండెగంటి విజయ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రంజాన్ రమేష్, కుడుముల వెంకటరామి రెడ్డి, టి. నాగరాజు, డాక్టర్ చల్ల నాగేశ్వరావు, బీ ఆర్ సోమ శేఖర్ రెడ్డి, కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

కూలీలకు 100 పని దినాల కల్పనకు ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలి

❖ సర్పంచులు వెంకటరెడ్డి, శ్రీనివాస్

దశ నడిగూడెం : గ్రామాలలో ఉపాధి కూలీలు వంద రోజులు పని దినాలు పూర్తి చేసుకునే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని రామాపురం, నడిగూడెం సర్పంచ్ లు బూత్కూరి వెంకటరెడ్డి , దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగుడెం మండలకేంద్రంలోని ఎన్ఆర్ఈజీఎస్‌కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు కోరట్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ లు తమ గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు పని దినాలను పూర్తి చేస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పని హక్కు కల్పించేందుకు యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.ఈ సందర్భంగా సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్ లను ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఓ రవి నాయక్,ఇసి శ్రీనివాస్,టిఏ లు అంజిరెడ్డి,సతీష్,సురేష్, సిఓ లు విజయ్,కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

నాచారం డివిజన్ పరిధిలో బిజెపి నాయకులపై బిఆర్ఎస్ కార్పొరేటర్ భర్త దౌర్జన్యం

❖ దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి..పోతగాని గోపాల్ గౌడ్..

దశ ఓయూ : నాచారం డివిజన్ పరిధిలోని రైతు బజార్ లోని బోర్ మోటార్ గత 2 నెలలుగా పనిచేయట్లేదు అని స్థానికులు తెలియచేయడం తో మోటార్ ను పరిశీలించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. బోర్ మరమ్మత్తులు చేసే వారితో మాట్లాడటం జరిగింది.అనంతరం ఈరోజు బోర్ మరమ్మత్తులు జరుగుతున్నాయి అని తెలుసుకుని అక్కడి రావడం జరిగింది.పనులు పరిశీలిస్తున్న గోపాల్ గౌడ్ దగ్గరకు అప్పుడే వచ్చిన సాయిజెన్ శేఖర్ పరుష పదజాలంతో అసభ్య పదాలతో దుర్భాషలాడుతూ ఒక రౌడీలా కొట్టడానికి పైకి రావడం జరిగిందాని.. రక్తం కళ్ళ చూస్తా,రాజకీయం చేయాలంటే బయపడాలని బెదిరించిన సాయిజెన్ శేఖర్.సాయిజెన్ శేఖర్ తీరును నిరసిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోతగాని గోపాల్ గౌడ్ , స్థానిక బిజెపి నాయకులు మల్కా ప్రకాష్, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,నవీన్ గౌడ్,దయ గౌడ్, అభిషేక్, సాయి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ గౌడ్,వెంకటేష్, నవీన్ చింటు,క్రాంతికుమార్,కళావతి లావణ్య, పార్వతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొప్పాపూర్ లో సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

దశ ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పై సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడం, విచారణ జరపడంలో సి ఎం రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునివ్వటం తో బొప్పాపూర్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్యుత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రెతల పెట్టి దహన సంస్కరణలు చేయడం బిఆర్ఎస్ పార్టీ నాయకుల అవివేకం అని అన్నారు.నిరసన కార్యక్రమంలో ఒక కులాన్ని కించపరిచే విధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరించారని ఆయన ఆరోపించారు.బి ఆర్ ఎస్ నాయకులకు యాదవులు ఓట్లు వేయలేదా అని, వీరు చేసిన అరాచకాలు ఎన్నో ఉన్నాయనీ ఆరోపించారు. సిట్ అధికారులు అందరినీ విచారించినట్లు గానే కేసీఆర్ ను విచారించారని అందుకు ఇలాంటి నిరసనలు చేయాల అని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు.గ్రామంలో మీకెంత బలం ఉందో మాకు కూడా అంత బలం ఉందని ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోవాలని లేనిచో తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్,ఎఎంసి డైరెక్టర్ కిష్టారెడ్డి ,గ్రామ ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముష్కం దత్తాది గౌడ్, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

దిశ,టేక్మాల్ : మెదక్ జిల్లా నియోజకవర్గం అందోల్ టేక్మాల్ మోడల్ స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్క రోజు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతి రోజు పుస్తకాలతో కుస్తీ పట్టి చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయులుగా కొలువుదీరారు. నిత్యం పాఠశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు పోటీతత్వంతో చదువులు చెప్పారు. తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు స్వయం పాలన దినోత్సవాన్ని వేదికగా చేసుకుని చదువులు చెప్పారు. నాయకత్వ లక్షణాలను కనబర్చడానికి వివిధ పదవులలో విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. కలెక్టర్ గా నైత్రిక, డిఈవోగా హర్షవర్ధన్ రెడ్డి, ఎంఈవో ఆరాధ్య, ప్రిన్సిపాల్ గా సేవిత్ విహారి లు వ్యవహరించారు. విద్యార్థులు బోధిస్తున్న తీరుతెన్నులను పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు బోధన తీరును పరిశీలించారు. స్వయం పాలన దినోత్సవంతో పాఠశాలలో విద్యార్థులు సందడి చేశారు. ప్రతి రోజు స్కూల్ యూనిఫామ్ లో వచ్చే విద్యార్థులు సీతాకోక చిలుకల వలే రంగు రంగుల వస్త్రధారణలతో రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చేసిన బోధన తీరును పరిశీలించిన వారి ప్రతిభ ఆధారంగా ఉత్తమ ప్రతిభావంతులను గుర్తించారు.

నాచారంలో ఘనంగా సుదర్శన హోమం

❖ బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం

దశ ఓయూ: లోక కళ్యాణం కోసం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం నాచారం కార్తికేయ నగర్‌లో మల్లెల నర్సింగ్ రావు, రేణుక ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హోమాన్ని భక్తిశ్రద్ధలతో, వేదోక్త విధానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అర్చకులు నరసింహ మూర్తి పర్యవేక్షణలో అర్చక బృందం సుదర్శన హోమాన్ని నిర్వహించగా, వేద పండితులు హోమం యొక్క ప్రాముఖ్యత, విశిష్టతలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, సుదర్శన హోమం నిర్వహించడం ద్వారా శక్తివంతమైన యోగం ఏర్పడి శత్రువులపై విజయం సాధించవచ్చని, దుష్టశక్తుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. అలాగే వ్యాపార వృద్ధి, వృత్తి పరంగా ఆర్థిక సమృద్ధి, కుటుంబంలో శాంతి సౌఖ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడంతో పాటు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ నాయకులు, పలువురు సంక్షేమ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సుదర్శన హోమం ద్వారా స్థానిక ప్రజలకు అనేక శుభఫలితాలు కలుగుతాయని పండితులు తెలిపారు. అనంతరం నర్సింగ్ రావు బర్త్ డే సందర్భంగా పలువురు ఆయనను గజమాలతో సత్కరించి కేకులు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు 24/7 హెల్ప్‌డెస్క్

దశ, సంగారెడ్డి సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సమయంలో ఫిర్యాదులు, సందేహాలు త్వరగా పరిష్కరించేందుకు జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో స్పెషల్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా,పారదర్శకంగా సాగేలా ఈ ఏర్పాటు చేశామని తెలిపారు. హెల్ప్‌డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721కు కాల్ చేసి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులు చేయవచ్చని అన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టుల్లో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహిస్తారు అని కలెక్టర్ ప్రావీణ్య వివరించారు.ఈ డెస్క్‌కు వచ్చే ప్రతి కాల్‌ను వెంటనే నమోదు చేసి, ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు

18వ వార్డు లో గడపగడపకి జోరుగా ప్రచారం

❖ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపియండి

❖ 18వ వార్డు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి బేగరి శశిరేఖ అనిల్ కుమార్

దశ, జోగిపేట : సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లో జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం ఆందోల్‌జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో 18 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బేగరి శశిరేఖ అనిల్ కుమార్ ఆ వార్డు ప్రజలను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ&సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే ఆయన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ ఇంకా ఏమి సమస్యలు ఉన్న ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి ఆమె పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.వారు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో అందోల్ జోగుపేటలో ఉన్న 20 వార్డులు అభివృద్ధి చెందుతాయని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సుమలత, అశోక్, పులుగు ఆనంద్, కృష్ణ, కిరణ్, షఫీ, చోటు, ఆబేద్, మన్సూర్, రవి, రాజు నర్సింగ్ నాగేష్ బన్సీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలి

❖ ఎస్పీ రోహిత్ రాజు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సోమవారం ఆయన పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బంది పనితీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.

సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై శ్రీనివాస్, టీజీఎస్పీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పదేళ్లు పత్తాలేరు: మంత్రి పొంగులేటి

- ఇప్పుడొచ్చి దండాలు పెడుతున్నారా..?
- పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు
- మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే
- ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు

దశ, భద్రాద్రి కొత్తగూడెం: పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా..? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా..? అంటూ తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు..? గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. "నాడు ఫామ్ హౌస్‌లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా?" అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్..!

"మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా" అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ.690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు.

ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కు నివాళులు అర్పించిన ఎక్సైజ్ సిబ్బంది

దశ ఎల్లారెడ్డిపేట: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జనవరి 23 న గంజాయి అక్రమ రవాణా దారులు కారుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీ కొట్టి ఘటనలో తీవ్రంగా గాయపడిన సౌమ్య నిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించడంతో సౌమ్య చిత్రపటానికి పూల మాల వేసి ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిబ్బంది మాట్లాడుతూ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య అక్రమంగా గంజాయి తరలిస్తున్న మురాను పట్టుకునేందుకు ధైర్యంగా విధులు నిర్వహించి తన ప్రాణాల్ని కోల్పోయిందని అన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ట్రైని ఎస్ఐ సంతోష్‌కుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్ రాజు,రాజేందర్, దివ్య, కిషోర్ వర్మ లు పాల్గొన్నారు.

యాదవుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు

- అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్

దశ రాజన్న సిరిసిల్ల: యాదవుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని అఖిల భారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ హెచ్చరించారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడానికి తీవ్రంగా ఖండించారు. దిష్టిబొమ్మకు గొర్రె తలకాయను పెట్టి మా యాదవులను అవమానపరిచారని, యాదవుల ఆత్మ అభిమానం దెబ్బతీసే విధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించారని యాదవ జాతికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. యాదవుల జోలికి ఎవరైనా వస్తే తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా కృష్ణకాంత్ యాదవ్ హెచ్చరించారు.

ఆంబోతు రాంబాబు నోరు అదుపులో పెట్టుకో

- నోరును పినాయిల్ తో కడిగి, భగ్గుమన్న చంద్రబాబు ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి శ్రీనివాస రావు

దశ ఓయూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు తల్లి గారిని నీచమైన అసభ్యమైన పదజాలం ఉపయోగించి మాట్లాడిన వైసీపీ మాజీ మంత్రి ఆంబోతు రాంబాబు నోరును సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట రాంబాబు ఫ్లెక్సీ ఫొటో కి ఫినాయిల్ తో రాంబాబు నోటిని చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ , స్కూల్ ఆఫ్ సిబిఎన్ ల సంయుక్త ఆధ్వర్యంలో నోటిని కడిగి హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్,స్కూల్ ఆఫ్ సిబిఎన్ అధ్యక్షుడు తలారి శ్రీనివాస రావు మాట్లాడుతూ. వైసీపీని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి రాజకీయంగా బొందపెట్టిన సిగ్గు రాలేదని, నీచమైన పదజాలంతో రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న వైసిపి నాయకులు ఆంబోతు రాంబాబు పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని ఇట్లాంటి పదజాలం ఉపయోగించే వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించరాదని అన్నారు. రాజకీయాలలో ప్రజాస్వామికమైన పద్ధతిలో విమర్శలు ఉండాలి కానీ హద్దులు మీరి అమ్మ, చెల్లి అని తేడా తెలియకుండా మాట్లాడే నాయకులను ప్రజలు రానున్న రోజుల్లో అంద పాతాళలోకి తొక్కేయాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలను ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వేణు, సైదులు, కళ్యాణ్ , విష్ణు ,మహేష్ ,నరేందర్, రాం ,హరీష్, పవన్ ,మహేష్ , రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే క్షమాపనలు చెప్పాలి

- రాచర్ల బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు

దశ ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె పొట్టేలు బొమ్మను తగిలించి దహనం చేయడం యాదవుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయటమేనని బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవులకు చిహ్నం మైన గొర్రెను ఇలా చేయడం మా యాదవ సమాజాన్ని కించపరచడమే "మీ పార్టీ ఆదేశాల మేరకు మీరు చేయవలసింది ఏమిటో చేసుకోండి" కానీ గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న యాదవుల ఆత్మభిమానం దెబ్బతీసేలా గొర్రె పొట్టేలు బొమ్మ తగిలించి మీరు చేసిన చర్యలు సమంజసం కాదు అన్నారు. దిష్టిబొమ్మకు గొర్రె పొట్టేలు బొమ్మ తగిలించి దహనం చేయడం చాలా బాధాకరమని అన్నారు. యాదవులను చిన్నచూపు చూస్తే సహించేది లేదని అన్నారు.వేంటనే క్షమాపణ చెప్పాలి లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించిన బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో రాచర్ల బొప్పాపూర్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఐదేళ్లు సేవకునిగా పనిచేసేందుకు అవకాశం ఇవ్వండి

- ఒకటవ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేసి చూపిస్తాను
- వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటాను
- 1వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డి అరుణ్

దశ, అందోల్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేట మున్సిపల్ పట్టణంలోని 1వ వార్డు అభివృద్ధి కోసం ఐదేళ్లు సేవకునిగా పనిచేసేందుకు అవకాశం కల్పించాలని, మున్సిపల్ పట్టణంలోనే ఒకటవ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డి అరుణ్ అన్నారు. వార్డు అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నా వని, వార్డులోని అభివృద్ధి పనుల తో పాటు ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, శాశ్వత నీటి సమస్య వంటి పనులు చేపడతా నన్నారు. రానున్న ప్రతి పండుగను వా ర్డులో వైభవంగా జరిపిస్తానని, బతు కమ్మ సంబరాలు, దసరా ఉత్సవాలు, గణేష్ మహోత్సవాలు, ఆషాడం లో బోనా లు వంటి పండు గలు మున్సిపాలిటీ లోనే ఆదర్శంగా జరిగాయని చెప్పుకునె "లా జరిపిచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. పేద ప్రజలకు తాను ఆర్థికంగా అండగా ఉంటానని, జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గడ్డి అరుణ్ కోరారు.ఈ కార్యక్రమం లో అంజి, నాగరాజ్,రాముగౌడ్, చంటి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం

- మెదక్ మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త పట్లోళ్ల, శశిధర్ రెడ్డి.

దశ, పటాన్చెరు: ఈనెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జండా ఎగరడం తథ్యం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. సోమవారం ఇస్నాపూర్ లో మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో గడీల శ్రీకాంత్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనీ 11 మున్సిపాలిటీలలో అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరిపినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రెబల్స్ బెడద లేకుండా సమన్వయం జరిపినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి గడువు చాలా తక్కువగా ఉన్నందువల్లా బీఆర్ఎస్ అభ్యర్థులు సమయం వృధా కాకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో విఫలమైన సందర్భాన్ని ప్రతి ఓటరుకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఏమయ్యాయి.? అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తే బీఆర్ఎస్ మున్సిపల్ వార్డు అభ్యర్థులు గెలవడం తథ్యం అని అన్నారు. ప్రచారం నిర్వహించుకోవడానికి కేవలం ఆరు రోజులే ఉన్నందున ప్రతి ఓటర్ ను కలిసి ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈనెల 16న అన్ని మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఘనపూర్ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, నాయకులు దుర్గయ్య,జోగు ధన్ రాజ్ ,రాము,లక్ష్మి కాంత్ రెడ్డి,దుర్గాసాయి,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బోణీ.. 32వ వార్డు ఏకగ్రీవం

- కాంగ్రెస్ బోణీ.. 32వ వార్డు ఏకగ్రీవం
- రెండోసారి కౌన్సిలర్ గా గోదల మానస సాయిరాం
- పురపోరులో కాంగ్రెస్ బోణీ చేసింది.

దశ, మెదక్ జిల్లా : మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు రచిస్తూ ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. సాధ్యమైనంత వరకు కౌన్సిలర్ స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు. మెదక్ మున్సిపాల్టీలోని 32 వార్డును ఏకగ్రీవం చేశారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలో మొత్తం 75 వార్డులకు గాను 415 నామినేషన్లు వచ్చాయి. మెదక్ మున్సిపాలిటిలో 32 వార్డులు ఉండగా, 32వ వార్డు నుంచి గోదల మానస సాయిరాం ఏకగ్రీవమయ్యారు. 32వ వార్డులో కాంగ్రెస్ నుంచి గోదల మానస సాయిరాం నామినేషన్ వేసి బరిలో నిలువగా, బీఆర్ఎస్ నుంచి ప్రత్యర్థులు గోదల జ్యోతి బరిలో నిలిచారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు చొరవతో గోదల జ్యోతి తమ నామినేషన్ ను ఉపసంహరణకు అంగీకరించింది. దీంతో గోదల మానస సాయిరాం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది.

పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రకటన ఎన్నికల గుర్తుల కేటాయింపు పై స్పష్టమైన ఆదేశాలు జారీ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

దశ, మెదక్ : మెదక్ జిల్లా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయింపు పోటీ చేయు అభ్యర్థుల జాబితా ఫారం 7 ద్వారా ప్రకటించబడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రకటన ఎన్నికల గుర్తుల కేటాయింపు పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ పూర్తయిన వెంటనే రేపు మధ్యాహ్నం మూడు గంటల వరకుప్రదర్శించవలసి పోటీ చేయు అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకై ఫారం 7 లు ఉపయోగించాలన్నారు.

ఉపసంహరణ నోటీస్ ఫారం 5 ను అభ్యర్థి స్వయంగా గాని అభ్యర్థి గాని అభ్యర్థి సంతకంతో కూడిన అభ్యర్థి వ్రాతపూర్వకంగా అనువదించబడిన ప్రతిపాదకుడు లేదా ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి అభ్యర్థి గాని అభ్యర్థిచే రాతపూర్వకంగా అనుమతించబడినటువంటి ప్రతిపాదనను ఎన్నికల ఏజెంట్ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని చెప్పారు అభ్యర్థి యొక్క అభ్యర్థిత్వం ఉపసంహరణ నోటీస్ సరి అయినదని అభ్యర్థి గుర్తింపు పట్ల ఆర్వో సంతృప్తి చెందినట్లయితే అట్టి అభ్యర్థి యొక్క ఉపసంహరణ నోటీసు పరిగణలోకి తీసుకోబడుతుందని వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి మున్సిపాలిటీకి సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

మొలుగూరి నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంద కృష్ణ మాదిగ

దశ నడిగూడెం : నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో విద్యుత్ షాక్ తో మరణించిన మొలుగూరి నరసయ్య కుటుంబాన్ని డాక్టర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటారని తెలిపారు నరసయ్య భార్య నర్సమ్మ,తల్లి ఎంకమ్మ ఇద్దరు కుమారులును (7,5 సం.) ఓదార్చి మీకు వెన్నంటి ఉంటాన ని,అదర్యపడొద్దని, చిన్న వయసులో నరసయ్య మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన వెంట ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి వేపూరి రాజు రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు ఎలమర్తి రాము హైకోర్టు అడ్వకేట్ దున్న అంబేద్కర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు వార్డ్ మెంబర్ కలకొండ లక్ష్మీ వీరయ్య నందిగామ రామారావు మొలుగూరి కరుణ తోళ్ల ప్రశాంతి కాంపాటి ప్రతాప్ గజ గంటి శ్యాం కుమార్దు న్న మీనయ్య మలుగూరి మొలుగూరి విశ్వాస్ రవి కిరణ్ విమల పంగు పరమయ్య, సైజు బాబు, కలకొండ సాల్మన్ బండారు శోభారాణి పోలంపల్లి అశోక్ గౌడ్ కూరాకుల సతీష్ కనకం గోపి తదితరులు పాల్గొన్నారు.